చెల్లిపోని బంధానికి రక్షా..

ఘనంగా రాఖీ వేడుకలు

అక్కాతమ్ముళ్లు, అన్నాచెల్లెళ్ల బంధానికి ప్రేమకు ప్రతీకగా ఉండే రక్షాబంధన్ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తమ సోదరులకు సోదరీమణులు రాఖీలు కట్టారు. అదేవిధంగా పాఠశాలల్లో రాఖీ వేడుకలు ఘనంగా జరిగాయి. రాఖీలు కొనేందుకు వచ్చిన మహిళలతో దుకాణాలు కిక్కిరిసిపోయాయి. – సాక్షి నెట్‌వర్క్


రఘునాథపాలెం: మంచుకొండలో..


నేలకొండపల్లిలో..


ఖమ్మం సహకారనగర్: రెజొనెన్స్‌లో..


కూసుమంచి: కస్తూర్బా పాఠశాలలో రాఖీలు కడుతున్న విద్యార్థినులు


ఖమ్మం మామిళ్లగూడెం: పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో..


కామేపల్లిలో..


తిరుమలాయపాలెంలో..


సర్వజ్ఞ పాఠశాలలో..


డీఈఓకు రాఖీ కడుతున్న శ్రీరామకృష్ణ విద్యార్థిని


సోదరుడికి రాఖీ కడుతున్న మహిళ


పొంగులేటి క్యాంపు కార్యాలయంలో దయాకర్‌రెడ్డికి రాఖీ కడుతున్న మహిళలు


ఖమ్మం అర్బన్: బ్లూమింగ్ మైండ్స్‌పాఠశాలలో..


ఆర్‌జేసీ కృష్ణకు రాఖీ కడుతున్న మహిళ

క్లుప్తంగా

ఫొటోగ్రాఫర్ సంపత్‌కు రాష్ట్రస్థాయి అవార్డులు


అవార్డు అందుకుంటున్న సంపత్

ఖమ్మంఅర్బన్: ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా సమాచార, పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యాన నిర్వహించిన పోటీల్లో ఖమ్మంకు చెందిన ఫొటోగ్రాఫర్ చావా సంపత్‌కుమార్ ప్రభుత్వ పథకాలైన మహాలక్ష్మి, రైతు భరోసా విభాగాల్లో రాష్ట్రస్థాయి అవార్డులకు ఎంపికయ్యారు. ఆయనకు హైదరాబాద్‌లో సోమవారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి అవార్డులు అందజేశారు

మొహినుద్దీన్‌కు..


అవార్డు అందుకుంటున్న మోహినుద్దీన్

తిరుమలాయపాలెం: ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫొటో పోటీల్లో కలర్ విభాగంలో రెండో బహుమతి సాధించిన ఫొటోగ్రాఫర్ మోహినుద్దీన్‌కు సోమవారం అవార్డు అందజేశారు. మండలంలోని జింకలగూడెం గ్రామానికి చెందిన మోహినుద్దిన్‌కి ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో అవనిగడ్డ ఎమ్మెల్యే బుద్దా ప్రసాద్ అవార్డు అందజేశారు. మొదటిసారిగా ప్రవేశపెట్టిన జర్నలిజం మాస్ కమ్యూనికేషన్ ఫొటోగ్రఫీ విభాగాన్ని ప్రవేశపెట్టిన సందర్భంగా మొదటిసారి రెండు రాష్ట్రాల స్థాయిలో పోటీలు నిర్వహించగా మొహినుద్దీన్ ద్వితీయ బహుమతి సాధించాడు.

దీక్ష విరమణ

నేలకొండపల్లి: దివ్యాంగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన నిరాహార దీక్షను సోమవారం విరమించారు. మూడు రోజులుగా మండల కేంద్రంలో దివ్యాంగుల జేఏసీ చైర్మన్ పీవీ.చలమయ్య దీక్షను చేపట్టగా శిబిరాన్ని ఎస్సై పి.సంతోష్ సందర్శించి ఆందోళనకారులతో మాట్లాడారు. సంఘం నాయకులు చలమయ్యకు నిమ్మరసం అందించి ఆందోళనను విరమిస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సైదులు, గరిడేపల్లి వెంకటేశ్వర్లు, భాస్కర్‌రావు, వీరన్న, వేణు, వెంకట్, నాగుల్‌మీరా, చందర్‌రావు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ధ్యానంతో ఒత్తిడి దూరం

ఖమ్మంసహకారనగర్: ఉద్యోగులు విధి నిర్వహణలో ఒత్తిడిని అధిగమించేందుకు ధ్యానం ఉపకరిస్తుందని బ్రహ్మకుమారి అరుణ తెలిపారు. కలెక్టరేట్‌లో సోమవారం అధికారులు, సిబ్బందికి బ్రహ్మకుమారీలు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అరుణ మాట్లాడుతూ.. రోజుకు కొద్దిసేపైనా ధ్యానం చేయాలని.. శారీరక వ్యాయామంతో పాటు ధ్యానం చేయడం వల్ల మంచి ఫలితం ఉంటుందని తెలిపారు. అలాగే, క్షమాభావన పెంచుకుని, మాట తీరు మార్చుకుంటూ స్వయం నియంత్రణ పాటించాలని సూచించారు. అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్, డీఆర్వో ఎం.రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	మిస్టర్ బచ్చన్
వినోద	ఆయ్
సాయిరాం	తంగలాన్
ఆదిత్య	కమిటీ కుర్రోళ్లు
శ్రీనివాస	డబుల్ ఇస్మార్ట్
సీఎస్ సినీ గెలాక్సీ	డబుల్ ఇస్మార్ట్

- ఖమ్మం గాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	30	బచ్చలికూర	4
వంకాయ	40		20
బెండకాయ	24	పాలకూర	3
పచ్చిమిర్చి	36		20
కాకర	24	చుక్కకూర	3
బోడ కాకర	160		20
బీర	40	తోటకూర	3
దొండ	30		20
పొట్లకాయ	36	గోంగూర	5
చిక్కుడు	56		20
గోరుచిక్కుడు	40	మెంతికూర	2
క్యాబేజీ	26		20
క్యాలీఫ్లవర్	40	కొత్తిమీర	1
ఆలుగడ్డ	40		25
చామగడ్డ	44	పుదీన	1
క్యారెట్	60		25
క్యాప్సికం	66	-ఖమ్మం వ్యవసాయం	

కేఎంసీ గ్రీవెన్స్‌కు 14 ఫిర్యాదులు

ఖమ్మంమయూరిసెంటర్: ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్‌కు 14 ఫిర్యాదులు అందగా ఆర్‌ఓ జి.శ్రీనివాస్ ఫిర్యాదులు స్వీకరించారు. రెవెన్యూ విభాగానికి సంబంధించి 6, ఇంజనీరింగ్ 3, టౌన్ ప్లానింగ్ 4, శానిటేషన్ ఒక ఫిర్యాదు వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. కమిషనర్ అభిషేక్ అగస్త్య ఆదేశాల మేరకు ఫిర్యాదుల పరిష్కారానికి ఆయా విభాగాల అధికారులకు దరఖాస్తులను పంపినట్లు చెప్పారు.

రేపు ఆడిటోరియాన్ని ప్రారంభించనున్న మంత్రి

నేలకొండపల్లి: మండల కేంద్రంలోని రామదాసు మందిరంలో నూతనంగా నిర్మించిన ఆడిటోరియాన్ని ఈ నెల 21న రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రారంభిస్తున్నట్లు భక్తరామదాసు విద్వత్ కళాపీఠం ప్రతినిధులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆడిటోరియం ప్రారంభానికి మంత్రితో పాటు, కలెక్టర్, భద్రాచలం దేవస్థానం ఈవోలు హాజరుకానున్నట్లు తెలిపారు. రామదాసు భక్తులు, ప్రజలు, అధికారులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

గురుకుల టీచర్ పోస్టులకు దరఖాస్తుల స్వీకరణ

ఖమ్మంఅర్బన్: ఖమ్మం అర్బన్‌లోని వెలుగుమట్ల గురుకుల పాఠశాలలో గెస్ట్ హిందీ పోస్టు, పీఈటీ పోస్టుల భర్తీకి అర్హులైన వారి నుండి మంగళవారం నుంచి ఈనెల 22 వరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్టు ఖమ్మం అర్బన్ ఎంఈఓ బి.రాములు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు ఈ పోస్టుల భర్తీకి స్థానికుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని, దరఖాస్తుదారులు తమ సంబంధిత సర్టిఫికెట్ల జిరాక్సులు జత చేసి అందించాలని పేర్కొన్నారు.

గ్రీవెన్స్‌ను సద్వినియోగం చేసుకోవాలి


దరఖాస్తు స్వీకరిస్తున్న తహసీల్దార్ ఇమ్రాన్

నేలకొండపల్లి: గ్రీవెన్స్‌ను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ ఇమ్రాన్ సూచించారు. మండల స్థాయిలో సోమవారం తహసీల్‌లో నిర్వహించిన గ్రీవెన్స్‌లో మొత్తం ఐదు దరఖాస్తులు అందించారు. వాటిలో 4 రెవెన్యూకు సంబంధించినవి, 1 పంచాయతీరాజ్‌కు చెందిన దరఖాస్తులు వచ్చాయి. వీటిని సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ యం.యర్రయ్య, విద్యుత్ ఏఈ కె.రామారావు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లక్ష్మికుమారి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కలెక్టర్ వస్తారని.. కదిలొచ్చారు

రఘునాథపాలెం: రఘునాథపాలెం తహసీల్‌లో సోమవారం గ్రీవెన్స్‌కు కలెక్టర్ వస్తున్నారని సమాచారంతో మండలానికి సంబంధించిన వారే కాకుండా నగరంలోని వివిధ డివిజన్లకు చెందిన వారు సైతం తమ సమస్యలను కలెక్టర్‌కు వివరించుకునేందుకు తహసీల్ వద్దకు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. కలెక్టర్ మరో మండలం పర్యటనకు వెళ్లారని తెలుసుకున్న ఫిర్యాదుదారులు పూర్తి చేసిన దరఖాస్తులను తహసీల్దార్‌కు అందించారు. మొత్తం 26 దరఖాస్తులు అందినట్లు వాటిలో రెండు వ్యవసాయశాఖకు సంబంధించినవి మిగిలినవి రెవెన్యూకు సంబంధించినవని తహసీల్దార్ లూథర్‌విన్సి తెలిపారు. ఈ మేరకు వందలాది మంది రఘునాథపాలెం సర్వే నంబర్ 218లో తమకు ఇళ్ల స్థలాలు ఇచ్చారని వాటిలో నుంచి ఇప్పుడు నాగపూర్–అమరావతి హైవే రోడ్డు వెళ్తుందని దానికి సంబంధించి ఇంత వరకు తమకు ఎవరూ సమాచారం ఇవ్వలేదని తమకు న్యాయం చేయాలంటూ పట్టాలు పొందిన లబ్ధిదారులు కలెక్టర్‌ను కలిసేందుకు వచ్చారు. కలెక్టర్ రాక పోవడంతో పట్టాలతో తమకు న్యాయం చేయాలంటూ నినాదాలు చేసి తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. వచ్చిన వారికి కార్యాలయంలో ఉండే అవకాశం లేక ఆరుబయటే నిలబడి దరఖాస్తులు అందించారు.


బైకులపై దరఖాస్తులు నింపుకుంటూ..


హాజరైన అధికారులు

బైరవునిపల్లిలో రెండు డెంగీ కేసులు

నేలకొండపల్లి: మండలంలోని బైరవునిపల్లిలో రెండు డెంగీ కేసులు నమోదయ్యాయి. బోదులబండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యాన పరీక్షలు నిర్వహించగా సోమవారం ఇద్దరికి డెంగీ నిర్ధారణ అయింది. దీంతో గ్రామంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు ముమ్మరం చేయగా ఎంపీడీఓ ఎం.ఎర్రయ్య, ఎంపీఓ శివ పరిశీలించి సిబ్బందికి సూచనలు చేశారు. అలాగే, డెంగీ బాధితులను పరామర్శించారు. పంచాయతీ కార్యదర్శి కె.నాగేశ్వరరావు, ఏఎన్ఎంలు నాగమణి, స్వాతి, ఆశా కార్యకర్తలు త్రివేణి, భాగ్యమ్మ పాల్గొన్నారు.

మంచుకొండలో గొర్రెలు చోరీ

రఘునాథపాలెం: మండలంలోని మంచుకొండలో ఆదివారం రాత్రి నాలుగు గొర్రెలను గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారు. గ్రామానికి చెందిన దొంతబోయిన సీతయ్య రోజులాగే గొర్రెలను దొడ్డిలోకి తోలి తడిక వేశాడు. తెల్లారేసరికి ఐదు గొర్రెలు చోరీ అయినట్లు ఆయన గుర్తించాడు. సమీప ప్రాంతాల్లో గాలిస్తుండగా ఒక గొర్రె పత్తి చేనులో ఉండగా మరో నాలుగు చోరీ అయ్యాయని బాధిత రైతు తెలిపారు.

దాడి ఘటనపై కేసు

నేలకొండపల్లి: మండలంలోని గ్రానైట్ కార్మికుడిపై దాడి చేసిన ఘటనలో ఇరువురిపై సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కోరట్లగూడెం సమీపంలోని క్వారీలో పని చేస్తున్న మధ్యప్రదేశ్‌కు చెందిన కార్మికుడు రామ్‌సింగ్‌ను గ్రామానికి చెందిన ఇరువురు వ్యక్తులు అకారణంగా దాడి చేశారని బాధితుడు సోదరుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

ఖమ్మంమయూరిసెంటర్: కోల్‌కతా నగరంలో మెడికల్ విద్యార్థినిపై అత్యాచారం చేసి, హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి మస్తాన్ డిమాండ్ చేశారు. ఈ మేరకు నగరంలో సోమవారం నిర్వహించిన సంఘ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడగా నాయకులు చందు, అజయ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మంరూరల్: కోల్‌కత్తాలో వైద్య విద్యార్థినిపై అత్యాచార ఘటనలోని నిందితులను కఠినంగా శిక్షించాలని ఏఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో మండలంలోని ముత్తగూడెంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. మండల కార్యదర్శి బి.మనోజ్, నాయకులు ఎస్.పవన్, నవీన్, సిహెచ్.మహేష్, ఎం.శివ, తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం సహకారనగర్: జూనియర్ డాక్టర్‌ను హత్య చేసిన దుండగలను శిక్షించాలని కోరుతూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్‌పీసీ) ఆధ్వర్యంలో నగరంలోని జెడ్పీ సెంటర్‌లో కొవ్వొత్తులు వెలిగించి నిరసన వ్యక్తం చేశారు. ఎస్‌టీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవరకొండ సైదులు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు యాదగిరి మన్సూర్, షఫీ, యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జీవీ.నాగమల్లేశ్వరరావు, పారుపల్లి నాగేశ్వరరావు, టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఏవి.నాగేశ్వరరావు, ఎస్.విజయ్ ఆయాసంఘాల నాయకులు పాల్గొన్నారు.


ఖమ్మం సహకారనగర్: నిరసన వ్యక్తం చేస్తున్న యూఎస్‌పీసీ నాయకులు


ఖమ్మంరూరల్: కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న ఏఐఎస్‌ఎఫ్ నాయకులు

భారత్‌బంద్‌ను జయప్రదం చేయండి

ఖమ్మం మామిళ్లగూడెం: ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుని పునఃపరిశీలించాలని కోరుతూ ఈనెల 21న నిర్వహించనున్న భారత్‌బంద్‌ను జయప్రదం చేయాలని మాల మహానాడు రాష్ట్ర నాయకులు గుంతేటి వీరభద్రం కోరారు. ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో సోమవారం ఖమ్మం జెడ్పీ సెంటర్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఈ బంద్‌కు అన్నివర్గాల వ్యాపారులు, విద్యాసంస్థలు సహకరించాలని కోరారు. జిల్లాలోని అన్ని సంఘాలు ఏకమై మండల కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముడుసు జాకోబ్ ప్రతాప్, పల్లి ఉపేందర్, దామల్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కుండపోత వర్షం

రఘునాథపాలెం: మండలంలోని బూడిదంపాడు, మంచుకొండ తదితర ప్రాంతాల్లో సోమవారం కుండపోత వర్షం కురిసింది. పది రోజులు నుండి తీవ్రమైన ఎండలతో అతలాకుతలం చేసిన ఉక్కపోతలను వర్షం చల్లపరిచింది. ఈ మేరకు ఎర్ర చెరువు, కుంట చెరువులు నిండి అలుగులు పోస్తున్నాయి. లోతట్టు ప్రాంతాలన్నీ జలమయంగా మారాయి.

గొలుసు అప్పగింత


గొలుసు అందజేస్తున్న నగేష్

రఘునాథపాలెం: మండలంలోని వీఆర్ బంజరలో పది రోజుల క్రితం పోగొట్టుకున్న బంగారు గొలుసును వ్యక్తికి దొరకడంతో దానిని వారికి సోమవారం అప్పగించి తన నిజాయితీని చాటుకున్నాడు. గ్రామానికి చెందిన లక్కు మురళి 10 రోజుల క్రితం గ్రామంలో నడుచుకుంటూ వెళ్తున్న క్రమంలో తన మెడలో ఉన్న తులం బంగారం గొలుసు జారిపోయింది. ఈ క్రమంలో గ్రామానికి చెందిన జెర్పుల నగేష్‌కు ఆ గొలుసు దొరకగా పోగొట్టుకున్న యువకుడికి అందించాడు. ఈ సందర్భంగా గ్రామస్తులు నగేష్‌ను అభినందించారు.

జ్వరాలపై ఆందోళన వద్దు

నేలకొండపల్లి: జ్వరాలపై ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎంపీడీఓ యం.యర్రయ్య అన్నారు. మండలంలోని బైరవునిపల్లిలో సోమవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీజనల్‌లో వచ్చే వ్యాధులపై అధికార యంత్రాంగం అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రజలు కూడ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వైద్యాధికారి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రఘునాథపాలెం ఎస్సైగా ప్రవీణ్

రఘునాథపాలెం: రఘునాథపాలెం స్టేషన్‌కు ఎస్సైగా ప్రవీణ్ కేటాయిస్తూ అధికారులు ఉత్తర్వులుజారీ చేశారు. వీఆర్‌లో ఉన్న ప్రవీణ్‌కు రఘునాథపాలెం పోస్టింగ్ ఇస్తూ ఆదేశాల్లో పేర్కొన్నారు. ఒకటి రెండు రోజుల్లో బాధ్యతలు తీసుకోనున్నారు.

కన్నేటి సేవలు మరువలేనివి

ఖమ్మంరూరల్: కాంగ్రెస్ పార్టీకి, మంగళగూడెం గ్రామ ప్రజలకు పార్టీ నాయకులు కన్నేటి వెంకన్న చేసిన సేవలు మరువలేనివని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం మంగళగూడెంలో జరిగిన వెంకన్న సంతాప సభలో దయాకర్‌రెడ్డి పాల్గొని నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... సర్పంచ్‌గా ప్రజల అవసరాలను గుర్తించి వారి కష్టసుఖాల్లో పాలు పంచుకుని ప్రజల మన్ననలు పొందిన వ్యక్తి వెంకన్న అని కొనియాడారు. నివాళులర్పించిన వారిలో మాజీ ఎంఎల్‌సీ బాలసాని లక్ష్మినారాయణ, మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, నాయకులు మద్ది వీరారెడ్డి, కళ్లెం భైరు హరినాథబాబు, కళ్లెం వెంకటరెడ్డి, నర్సింహారావు, సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, దండి సురేష్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న దయాకర్‌రెడ్డి

ఘనంగా ఫొటోగ్రఫీ దినోత్సవం

కూసుమంచి: ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. సీనియర్ ఫొటోగ్రాఫర్ ఎండీ .హఫీజుద్దీన్ ఆధ్వర్యంలో ఫొటోగ్రఫీ సృష్టికర్త లూయిస్ డాగ్యురే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. యూనియన్ మండలాధ్యక్షుడు శ్రీకాంత్, కార్యదర్శి సైదులు, కోశాధికారి నాగేశ్వరరావు, నాగు, ఎల్లాచారి, ఉపేందర్, శివ, గోపాలకృష్ణ, నాగార్జున, శ్రీను, జానీ పాల్గొన్నారు.

రఘునాథపాలెం: ఫొటో, వీడియోగ్రాఫర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో లూయిస్ డాగురే చిత్రపటానికి పూలమాలవేసి కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు. బల్లేపల్లిలోని మదర్ థెరిస్సా ఆశ్రయంలో పండ్లు పంపిణీ చేశారు. రాష్ట్ర అధ్యక్షుడు ఎస్‌కె. హుస్సేన్, ల్యాబ్ అధినేత నరసింహారావు ఇటీవల విద్యుత్ షాక్‌తో మృతి చెందిన అనిల్ కుమార్ కుటుంబానికి రూ.10 వేల చెక్కు అందించారు. రాష్ట్ర సహాయ కార్యదర్శి మారగాని వెంకట్, ఎస్.కె ఉస్మాన్, మండలాధ్యక్షుడు భూక్య భాషా, ప్రధాన కార్యదర్శి ఎస్కే.యాసిన్, ట్రెజరర్ గూగులోతు మంగీలాల్, భూక్యా బాలాజీ, రామకృష్ణ, వైస్ ప్రెసిడెంట్ వాంకుడోత్ జగదీష్, గౌరవ సలహాదారులు జూకంటి భద్రాచారి, సమ్మ వీరబాబు, కన్వీనర్ పెంట్యాల రాంబాబు, కుటుంబ భరోసా ఇన్‌చార్జ్ హనుమంతరావు, కార్యవర్గ సభ్యులు కల్యాణ్, రమేష్, శ్యాంప్రసాద్, శ్రీనివాస్, వేముల ఉపేందర్, రాము నాయక్, విజయ్, భవాని శంకర్ తదితరులు పాల్గొన్నారు.

నేలకొండపల్లి: మండల కేంద్రంలో మండల ఫొటో అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. మండలాధ్యక్షుడు గొలుసు ఆంజనేయులు, సంఘం నాయకులు జెర్రిపోతుల సత్యనారాయణ, నరేష్, వల్లాల ఉపేందర్, రాజు, రామగిరి రవి, కె.రేణుబాబు, సందీప్ పాల్గొన్నారు.

కామేపల్లి: ప్రపంచ ఫొటోగ్రఫీ డే సందర్భంగా మండలకేంద్రంలో మండల ఫొటో అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీనియర్ ఫొటోగ్రాఫర్లను సన్మానించారు. అసోసియేషన్ మండలాధ్యక్షుడు వరికొల్లు లక్ష్మినారాయణ, ప్రధాన కార్యదర్శి బాణోతు మోహన్, కోశాధికారి గణపారపు లక్ష్మినారాయణ, గాదె శ్రీనివాస్, షేక్ హుస్సేన్, వెంకట్, గురుమూర్తి, వీరభద్రం, నాగేషు, వీరన్న, సంతోష్, జహీర్, రవీందర్, సాయికుమార్, సురేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.


రఘునాథపాలెం: ఆర్థికసాయం అందజేస్తున్న ఫొటోగ్రాఫర్ల అసోసియేషన్ సభ్యులు


కూసుమంచిలో..


కామేపల్లిలో..